- సీజన్ దగ్గర పడుతున్నా తేలని ధరలు
- జీసీసీ నుంచి లభించని ప్రోత్సాహం
- గిరిజనులకు తప్పని ఆర్థిక ఇబ్బందులు

మందకొడిగా అటవీ ఉత్పత్తుల సేకరణ



అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులు, ఇతర తెగలకు అడవి ఉత్పత్తులే జీవనా ధారం. ఉత్పత్తుల ను సేకరించి వచ్చిన డబ్బులతో వేసవిలో కాలం వెళ్లదీసేవారు. కానీ ప్రోత్సాహం లేక పోవడం, గిట్టు బాటు ధర కల్పించక పోవడంతో అటవీ ఉత్పత్తుల సేకరణ మందకొడిగానే జరుగుతోంది.

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అడవుల్లో సహజ సిద్ధంగా లభ్యమయ్యే ఉత్పత్తుల సేకరణ ఆర్థికంగా లాభాదాయకం కాకపోడంతో గిరి జనులు ఆసక్తి చూపడం లేదు. ఒకప్పుడు వేసవిలో గిరిజనులకు మూడు నుంచి నాలుగు నెలల పాటు ఉపాధి ఇచ్చిన అటవీ ఉత్పత్తులు నేడు కడుపు నింపడంలేదు. క్రమంగా అటవి ఉత్పత్తులు తగ్గడంతో గిరిజనులు అడవి బాట పట్టడం మానేస్తు న్నారు. మారుతున్న వాతావరణానికి అటవీ ఉత్పత్తులు అశించిన స్థాయిలో లభ్యం కావడం లేదు. దీనికి తోడు గిట్టుబాటు ధర రావడం లేదు. దీంతో అటవీ ఉత్పత్తుల సేకరణ రాను రాను మరిచిపోయే పరిస్థితి నెలకొంది. అటవీ ఉత్పత్తులు సేకరించే సమయం దగ్గర పడుతున్నా ఇప్పటి వరకు ఈ ఏడాది రేట్లు ఇంకా కొలిక్కిరాలేదు.

గత ఏడాది చెల్లించిన ధరలు ఇలా..

కిలో తేనెకు 195, తేనె మైనం కిలోకు 120 రూపా యలు చెల్లించారు. విషముష్టి గింజలు కిలోకు 45, నల్లజీడి గింజలు కిలోకు 12, నరమామిడి చెక్కకు 32 రూపాయలు ఇచ్చారు. కానుగ గింజలు కిలోకు 10, చింతపండు కిలోకు 70, చిల్ల గింజలు కిలోకు 35, కరక్కయాలు కిలోకు 15 ఇప్పపువ్వు కిలోకు 20, విప్ప పరకకు కిలోకు 20 రూపాయలు చెల్లించారు.

పట్టించుకోని గిరిజన సహకార సంస్థ

అటవీ ఉత్పత్తుల సేకరణను గిరిజన సహకార సంస్థ ఇటీవల కాలంలో పట్టించుకోవ డం లేదు. అడ వి తల్లిని నమ్ముకొని అడవే ఆధారంగా చేసుకొని జీవించే ఆదివాసీలకు వేసవిలో అటవి ఉత్పత్తుల సేకరణ ప్రధానమైన జీవనోపాధిని ఇస్తుంది. అడవు ల్లో సేకరించే ఇప్పపువ్వు, ఇప్పపరక, తేనే, జిగురు వంటి ఉత్పత్తులను సేకరించి వాటిని గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న డీఆర్ డీపోలలో విక్రయించి ఉపాధి పొందుతారు. గిరిజను లు సేకరించిన ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు గిరిజన సహ కార సంస్థ ప్రతి ఏడాది ఫిబ్రవరిలో కొనుగోలు చేసేందుకు సంబందించిన రేట్లు సవరించి గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవల్సిఉంది. ఈ ఏడాది కొనుగోలు చేసేం దుకు ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. ఇప్పటి వరకు ఈ ఏడాది రేట్లు కూడా నిర్ణయిం చలేదు. ఆదివాసీలు అధికంగా నివ సించే జిల్లాలో గతేడాది అధికారులు పెద్దగా కొనుగో లుపై దృష్టి సారించలేదు. అరకొర ఉత్పత్తులను కొనుగోలు చేసి చేతులు దులుపుకున్నారు. అటవీ ఉత్పత్తులే జీవనా. దారంగా బతుకుతున్న ఆదివాసీలకు ఉపాధి కరవ య్యే పరిస్థితి నెలకొంది. వ్యవసాయ పనులు పూర్త యిన తర్వాత వేసవి కాలంలో గిరిజనులు అటవవీ ఉత్పత్తులు సేకరిస్తారు. గిట్టుబాటు ధర రాక అధికా రుల ప్రోత్సాహం కరువై ఉపాధి బారమవుతోంది. సేక రించిన అటవీ ఉత్ప త్తులు విక్రయించేందుకు ఇబ్బం దులు పడుతున్నారు. ఆదివాసులు సేకరించిన ఇప్ప పువ్వు బహిరంగ మార్కెట్‌లో విక్రయించే అవకాశం లేదు. గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులను జీసీసీ ఏర్పాటు చేసిన డీఆర్‌డీపోలలో కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించాలని కోరుతున్నారు.

13 మండలాల పరిధిలో..

జిల్లాలోని 13 మండలాల పరిధిలో ఆదివాసీలు అటవీ ఉత్పత్తులు సేకరిస్తారు. వర్షకాలంలో వ్యవ సాయం సాగు చేసుకునే గిరిజనులు మార్చి, ఏప్రిల్, మేలలో అడవిలో లభించే అటవి ఉత్పత్తులను సేకరించి ఉపాధి పొందుతారు. అడవుల్లో దొరికే ఇప్పపువ్వు, తప్పి జిగురు, విప్ప పరక, తేనే, విషము ష్టి గింజలు, నల్లజీడి గింజలు తదితర ఉత్పత్తులను జీసీసీ డీఆర్‌డీపోలలో విక్రయించి పొట్ట పోసుకుటారు. ఆదివాసీల జిల్లాలో అటవీ ఉత్పత్తుల సేకరణలో ముందంజలో ఉండాల్సిన గిరిజన జిల్లాలో అరకొర కొనుగోళ్లతో సాగుతోంది. అధికారులు కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపకపోవడంతో సేకరించిన ఆదివాసీలు దళారులకు విక్రయిస్తు న్నారు. రాత్రనక, పగలనక అడవుల్లోకి పోయి గిరిజనులు సేకరించిన ఉత్పత్తులకు ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర చాలా తక్కువగా ఉంది. గత ఏడాది తేనే ధర బయట మార్కెట్‌లో కిలో 450 రూపాయలు ఉం ది. ప్రభుత్వం మాత్రం 195 రూపాయలకే కిలో చొప్పున కొనుగోలు చేసింది. ఇప్పపువ్వు మార్కెట్‌లో కిలోకు 50 ఉండగా ప్రభుత్వం 20 రూపాయలకే కొనుగోలు చేసింది. అన్ని ఉత్పత్తులకు బయట మార్కెట్‌కు ప్రభుత్వం ఇస్తున్న ధరకు సగం వ్యత్యాసం ఉంది.

త్వరలోనే ధరలు నిర్ణయిస్తాం..

- తారాచంద్, జీసీసీ మేనేజర్

గిరిజనులు సేకరించిన అటవి ఉత్పత్తులకు త్వర లోనే ధరలు నిర్ణయించేందుకు చర్యలు తీసుకుంటాం. ఆదివాసీలకు ప్రయోజనం చేకూరేలా గిట్టుబాటు ధర కల్పిస్తాం.

వార సంతకు వేలం

కౌటాల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రతీ సోమవారం నిర్వహించే వార, పశువుల సంతలకు వేలం నిర్వహిం చారు. ముందుగా పశువుల సంత వేలం పాటను కుమరం సకారాం రూ.28.45 లక్షలకు దక్కించుకున్నారు. వార సంతను అనంతుల సాయి రూ.7.25 లక్షలకు దక్కం చుకున్నారు. గతంలో కంటే రెండింతల వేలం పాట జరగడంతో కౌటాల గ్రామ పంచాయతీకి భారీగా ఆదాయం సమ కూ రింది. కార్యక్రమంలో కౌటాల సీఐ రమేశ్, ఎంపీడీవో ప్రసాద్, ఎస్సై మధుకర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాంతయ్య, మాజీ ఎంపీపీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కాగజ్‌నగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఇఫ్తార్ విందును మంగళవారం సాయంత్రం కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైందన్నారు. శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్ పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, మత పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): రంజాన్ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జమాల్‌పూర్ సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హమీద్, షఫీక్, అయ్యూబ్, పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

రెబ్బెన, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ మోడల్ ఇళ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ మోడల్ ఇళ్ల పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ ఇళ్ల పనులను వేగవంతం చేయాలని చెప్పారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ నీరు అందని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయంగా చర్యలు చేపట్టాలన్నారు. మండలంలో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రెబ్బెన మండంలో భూముల క్రమబద్ధీకరణ పథకం లక్ష్యాన్ని ఈ నెల 31వ తేదీలోగా వంద పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకరమ్మ, హౌసింగ్ శాఖ డీఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదిని హత్య చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



సిర్పూర్(టి)లో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

సిర్పూర్(టి), మార్చి 25 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం చంపాపేటలో సోమవారం జరిగిన న్యాయవాది ఇజ్రాయెల్‌ను హత్య చేసిన హంతుకుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిర్పూర్(టి) బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయవాది హత్యపై ప్రభుత్వం తక్షణం విచారణ జరిపి హంతకులకు ఉరి శిక్ష పడేలా చూడాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు కిశోర్‌కుమార్, శ్రీనివాస్, దయరాజ్‌సింగ్, గణపతి, సతీష్, కళ్యాణ్, మహ్మద్ మతీన్ తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై కాగజ్‌నగర్ టౌన్, రూరల్ పోలీసు స్టేషన్‌లో మంగళవారం బీఆర్‌ఎస్ ఆధ్వ ర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకుడు లెండుగురె శ్యాంరావ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై నిరాధారమైన ఆరోపణలు చేసినందున కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాసిపాక రాజు, దాసరి నరేందర్, పర్వతి అంజన్న, రేణికుంట్ల ।నివాస్, శోభన్, రాజేశ్, టార్జన్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సిర్పూర్(యు), మార్చి 25 (ఆంధ్రజ్యోతి): చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం చట్టలపై ప్రజలకు ఎస్సై అవగాహన కల్పించారు. అనంతరం ఇక్కడి నుంచి బదిలీపై వెళ్తున్న ఏఎస్సై వెణుగోపాల్‌ను సిర్పూర్(యు) గ్రామస్థులు సన్మానించారు.

ఆదివాసీ యువకుడి వివాహానికి ఆర్థిక సాయం

సిర్పూర్(యు), మార్చి 25 (ఆంధ్రజ్యోతి):మండలంలోని మహగాం గ్రామ పంచాయితీ పరిదిలో గల పటేల్‌గూడ గ్రామానికి చెందిన ఆదివాసీ యుకకుడి వివాహానికి స్థానికులు జమ చేసిన 33,500 రూపాయిలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ కోడప్పా గంగారాం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్థులు తమ వివాహాల కార్యక్రమాల్లో హాయిరీలను నిషేధిస్తు తీర్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామ దేవరి పెందోర్ సీతారాం, గట్టియల్ గేడం నాగోరావు, మహాజన్ మెస్రం నాగోరావు, మడావి దూర్నథ్, మాజీ సర్పంచ్ ఆత్రం పద్మబాయిరాజేశ్వర్, ఆత్రం ప్రకాష్, గేడం సతీష్, పాల్గొన్నారు.

గర్భిణులకు అవగాహన కల్పించాలి

వాంకిడి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేయించుకునేలా గర్భిణులకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని వైద్యాధికారి వినయ్ అన్నారు. వాంకిడి ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య క్రేందంలో మంగళవారం ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎంలకు సమీక్షా సమా వేశం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌వీ రవిదాస్, పీహెచ్‌ఎన్ క్రిస్టియానా, సిబ్బంది పాల్గొన్నారు.

28న ఔత్సాహిక సినీ రచయితలకు శిక్షణ

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్‌లో ఔత్సాహిక సినీ రచయితలు, దర్శకులకు ఈ నెల 28న ఒక్క రోజు ఉచిత శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ టీవీ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, దర్శక నిర్మాత నాగబాల సురేష్‌కుమార్ అన్నారు. డీపీఆర్‌వో కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. వివరాలకు 88 97829240, 8639877657, 9573246726, 8374385011 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్ పేపర్ మిల్లు మాజీ జనరల్ సెక్రటరీ, సీనియర్ కార్మిక సంఘం నాయకులు పెద్దింటి రాజం మృతి చెందడంతో పలువు రు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్మికుల సంక్షేమం కోసం, మిల్లు అభివృద్ధి కోసం పెద్దింటి రాజం చేసిన కృషిని ఆయా సంఘాల నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో కలికోట రమణయ్య, వెన్న మధుసూదన్‌రావు, కత్తి నాగయ్య, తాటి రాంచెందర్, పులి తుకారం తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్య మైన విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంగా కేబీ ఆసిఫాబాద్ సర్కిల్ పరిధిలో కెపాసిటర్ బ్యాంకులు పెట్టినట్లు విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాథోడ్ శేషారావు తెలిపారు. స్థానికంగా మంగళవారం ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు లైన్‌లో కెపాజిటర్ బ్యాంకులు 34 పెట్టినట్లు వివరించారు. వోల్టేజీలో హెచ్చు తగ్గులు లేకుండా ఎంతగానో కెపాసిటర్ బ్యాంకులు ఉపయోగపడుతాయన్నారు. కెపాసిటర్ బ్యాంకులు పెట్టడం వల్ల సబ్ స్టేషన్, లైన్‌లలో విద్యుత్ సరఫరాలో ఓవర్ లోడ్ కాకుండా నియంత్రిస్తుందని చెప్పారు. సబ్ స్టేషన్‌లలో 1 ఎంవీఏఆర్, 2 ఎంవీఏఆర్ కెపాసిటర్లు పెడుతున్నామని, అలాగే 11 కేవీ లైన్లలో 600 కేవీఆర్ కెపాసిటర్లు అమర్చడం వల్ల పవర్ ఫాక్టర్ మెరుగు పడుతుందని అన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు పారిశ్రామిక ఫీడర్లకు లో వోల్టేజీ వల్ల మోటార్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతాయన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ఆ్వరా పవర్ ఫాక్టర్ గణనీయంగా మెరుగు పరచడానికి కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతున్నాయన్నారు. టెక్నికల్ నష్టాలు గణనీయంగా తగ్గుతాయని చెప్పారు. పరికరాల మన్నిక కూడా పెరుగుతుందన్నారు. పారిశ్రామిక వినియోగదారులకు కెపాసిటర్లు పెట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నామన్నారు. వీటి వల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ ఉండదని తెలిపారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు కనీస వేతనం 18వేల రూపాయలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాగజ్‌గనర్ పట్టణంలో మంగళవారం సీఐటీయు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ. 18 వేల వేతనం ఆశా వర్కర్లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవరిస్తోందన్నారు. ఆశ వర్కర్లతో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజా ఉద్యమం తప్పదన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మ, నాయకులు పంచశీల, జయ, జమీల, దమయంతి, సురేఖ, సుమలత, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్, కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ పాల్గొన్నారు.

పోడు రైతులను ఇబ్బంది పెట్టొద్దు



జిల్లా అటవీ అధికారికి వినతి అందజేస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

ఆసిఫాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పోడు రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. పోడు రైతులు తమ గోడును వెల్లబోసుకోగా స్పందించిన ఆయన మంగళవారం జిల్లా కేంద్రంలోని ఫారె స్టు జిల్లా అధికారి కార్యాలయానికి వెళ్లి సమస్యలను జిల్లా ఫారెస్టు అధికారి నీరజ్‌కు మార్కు వివరించారు. అటవీ ప్రాంతంలోని గ్రామాల్లో తాగునీటి బో ర్లు వేసుకునే అవకాశం కల్పించాలని, హక్కు పత్రాలు కలిగినటు వంటి రైతులను పత్తి కట్టే తీసేందుకు ఫారెస్టు అధికారులు ఇబ్బంది పెట్టొద్దన్నారు. పోడు భూముల్లో కందకాలు తవ్వకుండా చూడాలని రెవెన్యూ, అటవీశాఖల మధ్య నలుగు తున్న భూము లను జాయింట్ సర్వే నిర్వహించి రైతులు సాగు చేసుకునే విధంగా అవకాశం కల్పిం చాలని కోరారు. జిల్లా అటవీ శాఖాధికారి నీరజ్‌కుమార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఆయన వెంట మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి, మాజీ ఎంపీపీ నానయ్య, నాయకులు విశ్వేశ్వర్, పోశం, ఉమామహేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

జైనూర్, మార్చి25 (ఆంధ్రజ్యోతి): రాం నాయక తండాలోని సమస్యలను పట్టించుకోని గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. గ్రామస్థులు మంగళవారం సమావేశమై కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఈ మేరకు తీర్మానం కాపీని కలెక్టర్‌కు అందజేశామని గ్రామస్థుడు రాథోడ్ రాందాస్. మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేష్, కాంబ్లే ధమ్మపాల్ తెలిపారు. కార్యక్రమంలో రఘునాథ్, సోపాన్, రాథోడ్ జయరాం, దొండిబా, శంకర్, రాందాస్, అశోక్, జాదవ్, రాజేష్ పాల్గొన్నారు.

ఆస్తి పన్ను సగమే వసూలు

- నెలాఖరులోగా వందశాతం చేరుకునేందుకు అధికారుల పాట్లు

కాగజ్‌నగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో ఆస్తి పన్ను వసూలు కేవలం 57శాతమే వసూలయ్యాయి. రెండు నెలలుగా మున్సిపల్ కమిషనర్ అంజయ్య, సిబ్బంది, ఉద్యోగులు అంతా కలిసి క్షేత్ర స్థాయిలో తిరుగుతున్నారు. పదిహేను రోజుల క్రితం కూడా మొండి బకాయిల జాబితా పరిశీలించారు. ఇందులో మూడేళ్లుగా చెల్లించని వంద మందికి రెడ్ నోటీసులు జారీ చేశారు. కాగజ్‌నగర్ మున్సిపాల్టీకి ఆస్తి పన్ను వసూలు రూ.3.97 కోట్లు లక్ష్యంగా ఉంది. ఇందులో రూ.1.98 కోట్లు(57 శాతం) వసూలు చేశారు. వంద శాతం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారి చేస్తున్నప్పటికీ కూడా పూర్తి స్థాయిలో వసూలు కావడం లేదు. గతంలో ఆస్తి పన్ను రివైజ్ చేసిన సమయంలో భువన్ సర్వే కొనసాగింది. ఇందులో కూలిన పురాతన ఇంటికి ఆస్తి పన్ను కలిపారు. ఇటీవల అదనపు కలెక్టర్ దీపక్ తవారి సైతం మున్సిపాటిలీలో తిరిగి పన్ను వసూళ్లపై ఆరా తీశారు. కొన్ని ఇళ్ల యాజమానులు స్థానికంగా లేక పోవడంతో, కొన్ని నివాస యోగ్యంగా లేక పోయిన ఆస్తి పన్ను రెండింతలు వస్తుండడంతో కూడా లక్ష్యం చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది. జీహెచ్ఎంసీ ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ 90 శాతం రాయితీ ఇచ్చింది. దీంతో ఆస్తి పన్ను కట్టేందుకు సులువుగా ఉండడంతో లక్ష్యం చేరుకునే అవకాశం ఉంది. మున్సిపాలిటీకి మాత్రం ఏ మాత్రం రాయితీ అవకాశం కల్పించక పోవడంతో కూడా ఆస్తి పన్ను దారులు అంతగా ఆసక్తి చూపడం లేదని చెబుతున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఎస్పీఎం, సర్‌సిల్క్ మిల్లు ఉన్నాయి. ఎస్పీఎం యాజమాన్యం సాలీనా ఆస్తి పన్ను చెల్లిస్తోంది. సర్‌సిల్క్ మిల్లు స్థలాలు లిక్విడేషన్ పరిధిలో ఉండడంతో ఆస్తి పన్ను వసూలు చేయరాని పరిస్థితి ఏర్పడింది. మరో ఐదు రోజులు గడిస్తే ఆర్థిక సంవత్సరం ముగియనుంది. మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మేనేజర్ క్రాంతి వార్డుల్లోనే పర్యటిస్తున్నారు. సిబ్బందికి సూచనలు చేస్తూ వసూళ్లపై దృష్ట పెడతున్నారు.



వివరాలు తెలుసుకుంటున్నఅదనపు కలెక్టర్ దీపక్ తివారి(ఫైల్)

ఏఐతో విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యం

కౌటాల, మార్చి 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఏఐ ఉపయోగపడుతుందని ఎంఈవో హన్మంత్ అన్నారు. మండలంలోని బోధంపల్లి మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కృతిమ మేధో ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3, 4, 5 తరగతులలో వెన కబడిన విద్యార్థులలో పది మందిని ఎంపిక చేసి ఏఐ సహాయంతో మెరుగు పరుస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అరుణ్, శైలజ, కమల, పాలొత్తన్నారు.

పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి): కృత్రిమ మేధా ద్వారా విద్యార్థులు వారి అభ్యసనను మెరుగు పర్చుకోవాలని ఎంపీడీవో ఆల్బర్ట్ అన్నారు. మంగళవారం మండలంలోని చెడ్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ(ఏఐ) ల్యాబ్‌ను తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సంద్భంగా వారు మా ట్లాడుతూ కృత్రిమ మేధా ద్వారా బోధన విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలను సాధించేందుకు దోహదపడుతుందని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రమేష్‌బాబు, డీఈ భద్రయ్య, ప్రధానోపాధ్యాయుడు అశోక్ చందర్‌గౌతమ్, ఆర్ఐ రాజేశ్వర్, ఉపాధ్యాయుడు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక మార్గంలో నడిచి దేవుడి కృపకు పాత్రులు కావాలని ప్రముఖ సినీ టీవీ నటులు రచయిత దండనాయకుల సురేష్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ మాల దీక్ష పరుల ఆహ్వానం మేరకు భిక్షలో పాల్గొన్నారు. కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయంలో విశిష్టతను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వివేక్, వెంకటేష్, సుధాకర్, సంతోష్ పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

రెబ్బెన, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పదవీ విరమణ పొంది ఇప్పటి వరకు హెల్త్ కార్డు లేని విశ్రాంత ఉద్యోగులు ఈ నెల 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయభాస్కర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి నెల 31వ తేదీ తర్వాత దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉండదని పేర్కొన్నారు. గడువులోగా దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిర్రకుంట 11 కేవీ ఫీడర్ లైన్‌లో విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ ఊర్మిళ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిర్రకుంట, మాలన్‌గొంది, తుంపల్లి, కోసారా, పహాడిబండ, గ్రామాల ప్రజలు గమనించాలని కోరారు.


ఎటుచూసినా చెత్తాచెదారమే

- దుర్గంధంతో పల్లె ప్రజల అవస్థలు
- డ్రైనేజీలు లేక రోడ్లపైనే మురుగునీరు
- పట్టించుకోని అధికారులు


రోడ్డుపై నిలిచిన మురుగునీరు

పెంచికలపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పల్లెల్లో ఎటుచూసినా చెత్తాచెదారం పేరుకుపోయి కనిపిస్తోంది. వీధుల్లో చిన్న గుంత ఏర్పడినా పూడ్చే వారే కరువయ్యారు. ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోతున్నది. డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపైనే పారుతోంది. మురుగునీటిలో పందులు స్వైర విహారం చేస్తుండడంతో దుర్గంధంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. దోమలు పెరిగిపోయి ప్రజలు వ్యాధుల బారిన పడుతు న్నారు. మండలం లోని పలు గ్రామాల్లో పారిశుధ్య లోపంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండలంలోని చెడ్వాయి గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. మురుగు నీరు కాలువల నిర్వహణ సక్ర మంగా లేక మరికొన్ని చోట్ల మురుగు నీటి కాలువలు లేక రోడలపై మురుగు నీరు చేరి మురికి కూపంలా తయారైంది.

సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో పట్టించుకునేవారు కరువయ్యారు. ఏడాది కాలంగా ప్రత్యేక అధికారులకే ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. వారి తీవ్ర పని ఒత్తిడి ఉండడంతో పర్యవేక్షణ కొరవ డింది. చెత్తాచెదారం పేరుకుపోయి దోమల మోతతో వ్యాధుల భయంతో ప్రజలు వణికిపోతున్నారు. గ్రామాల్లో మురు గునీరు నిలిచిపోయిన చోట్ల పందులు తిష్ట వేస్తున్నాయి. డ్రైనేజీల్లో చెత్త తొలగించక పోవడంతో మురుగునీరు పారడం లేదు. దీంతో మురుగు నీరు అక్కడే నిలిచి పందుల కు వీధి కుక్కలకు ఆవాసం గా మారుతున్నాయి. దీంతో దుర్గంధం వెదజల్లుతూ ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు.


మురుగు నీటిలో పందులు


చెడ్వాయి గ్రామంలో పేరుకుపోయిన చెత్త

పంచాయతీలకు నిధుల కొరత..

గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు సకాలంలో నిధు లు విడుదల చేయడం లేదు. దీంతో పంచాయతీలు నిధుల కొరతతో కొట్టు మిట్టాడుతున్నాయి. ఏడాది కాలంలో పంచాయతీలకు రావాల్సిన నిధులు రాక పోవడంతో పాలన అస్తవ్యస్తంగా మారింది. ఇంటి పన్నుల వసూళ్లు కార్మికుల వేతనాలు క్లోరినేషన్ వీధి లైట్లు ఇతరాత్ర నిర్వహణ అంతా పన్నుల రూపంలో వచ్చిన నిధులతోనే చెల్లించాల్సి వస్తోంది.

ఇక కొన్ని పంచాయతీల్లో కార్యదర్శులు సొంత డబ్బులు వెచ్చించి చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల జిల్లాలోని పలు పంచాయతీల్లో కార్యదర్శులు ఎంపీడీవోలకు సైతం తాము గ్రామాల్లోని అప్పుల బారాన్ని మోయ లేకపోతున్నామని వినతిపత్రాలు సైతం అందజేయడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అధికారులు స్పందించి పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఈదురుగాలుల తీవ్రతకు విద్యుత్‌శాఖకు నష్టం

కమలాకర్, కాగజ్‌నగర్ పట్టణ ఏఈ



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: పట్టణంలో నాలుగు రోజుల క్రితం ఈదురుగాలుల తీవ్రతకు విద్యుత్ శాఖకు ఎంత నష్టం జరిగింది. ఏఏ ఏరియాల్లో ఇంకా విద్యుత్ పునరుద్ధరణ కాలేదు.

ట్రాన్స్‌కో ఏఈ: తీవ్రమైన గాలి బీభత్సంతో విద్యుత్ శాఖకు రూ. 30 లక్షలకు పైగానే నష్టం జరిగిందని అంచనా. ఇంకా నష్టం పెరగొచ్చు. కాగజ్‌నగర్ పట్టణంలో 20 ఎల్‌టీలు, పలు చోట్ల 11కేవీ విద్యుత్ లైన్లు, 23కు పైగా కరెంటు స్తంభాలు పడిపోయాయి. కేవలం సర్‌సిల్క్ ఏరియాలోనే 11పైగా స్తంభాలు పడిపోయాయి. ఆ పోల్స్‌పై సర్వీసులు మినహాయించి సర్‌సిల్క్ ఎఫ్ క్వార్టర్స్, గంగారాం బస్తీ, ఫారెస్టు డివిజన్ కార్యాలయం రోడ్డు సర్వీసుల సరఫరా పునరుద్ధరించాం.

ఆంధ్రజ్యోతి: వేసవి కాలంలో డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరాకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు ఏంటి?

ట్రాన్స్‌కో ఏఈ: వేసవి కాలంలో డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరపరాకు ప్రత్యేక చర్యలు తసుకుంటున్నాం. ఇందులో భాగంగా పట్టణంలోని పెట్రోలుపంపు, మార్కెట్ ఏరి యాల్లో ఎనిమిది అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశాం. పనులు కొనసాగుతున్నాయి.

ఆంధ్రజ్యోతి: కొంతకాలంగా తరుచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతున్నది. సమస్యకు కారణం ఏంటి?

ట్రాన్స్‌కో ఏఈ: గతంలో బెల్లంపల్లి నుంచి విద్యుత్ సరఫరా ఉండడంతో తరుచూ సమస్యలు వచ్చేవి. ప్రస్తుతం విద్యుత్ సరఫరా కోసం అదనంగా ఒక 20 యాంప్ కెపాసిటర్‌ను ఈస్‌గాంలో ఏర్పాటు చేశాం. లో ఓల్టేజి సమస్యతోపాటు ఇక నుంచి ఏ ఇబ్బందులు తలెత్తవు.

ఆంధ్రజ్యోతి: పట్టణంలో ఎంత మందికి 'గృహజ్యోతి' వర్తిసోంది?

ట్రాన్స్‌కో ఏఈ: గృహజ్యోతి పథకంలో భాగంగా పట్టణంలోని 1,200పైగా సర్వీసులకు పైగా ప్రభుత్వంనుంచి రాయితీ అందుతోంది. అర్హత ఉన్న వారికి అందకుంటే దరఖాస్తు చేసుకోవాలి. పరిశీలించి నిబంధనల ప్రకారం వర్తింపజేసే అవకాశం ఉంది.

\- కాగజ్‌నగర్ టౌన్, ఆంధ్రజ్యోతి

పనులను వేగవంతం చేయాలి

కాగజ్‌నగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలి కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలో చేపడుతున్న ఇందిరమ్మ మోడల్ నిర్మాణ పనుల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, తహసీల్దార్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి


ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా

కాగజ్‌నగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకొని విద్యారంగంలో మంచి ఫలితాలు సాధించాలని సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా అన్నారు. మండలంలోని ఆరెగూడ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కృతిమ మేధో ల్యాబ్‌ను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కృతిమ మేధో శక్తి విద్యార్థులకు వరంగా ఉన్నట్టు తెలిపారు. ఈ అవకాశాలను చక్కగా సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ ఉప్పులేటి శ్రీనివాస్, మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్, తహసిల్దార్ కిరణ్, ప్రధానోపాధ్యాయుడు పర్ష చంద్రశేఖర్, విజయలక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతితో మరింత బాధ్యత

ఆసిఫాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పదోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుందని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లాలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తూ ఏఎస్సైలుగా పదోన్నతి పొందిన మెంగారావు మంగళవారం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా ఎస్పీ అభినందించి ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతితో పోలీసులకు గుర్తింపు ఉత్సాహం వస్తుందని, మంచి పని తీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


ఎస్పీ శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏఎస్పీ మెంగారావు

దేశ పురోగతికి ఒకే ఎన్నికల విధానం

దహెగాం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): దేశ అభివృద్ధి, పురోగతికి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానం అవసరమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల వ్యయం, సమయం కలిసి వస్తుందన్నారు. దీంతో పాలనపై దృష్టి సారించవచ్చని తెలిపారు. కొన్ని ప్రాంతీయ పార్టీలు ఈ విధానంపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని చెప్పారు. వారికి దేశ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ధనుంజయ్, వీరభద్రాచారి, ప్రభాకర్‌గౌడ్, దామోదర్, తిరుపతి గౌడ్, వెంకటేశం, రాజీవ్, రమేష్, చందు, ప్రదీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో గ్రామాలు ఆగం

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

కాగజ్‌నగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పనులు, పారిశుధ్య పనులు జరుగక ఆగమవుతున్నాయని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి గ్రామంలో మంగళవారం పర్యటించిన ఆయన గ్రామస్థులతో మాట్లాడారు. 15 నెలలుగా సర్పంచ్‌లు లేక పోవటంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రావడం లేదన్నారు. వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతున్నదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ప్రత్యేకాధికారుల పాలనలో చెత్తాచెదారం పేరుకుపోయి ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. తుంగమడుకు గ్రామానికి రోడ్డు వేయడం చేత కావడం లేదని విమర్శించారు. నెల రోజుల్లో గ్రామానికి రోడ్డు వేయకుంటే బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాజ్‌కుమార్ యాదవ్, కాశపాక రాజు, అంజన్న, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


మురుగునీటిని పరిశీలిస్తున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

గోదావరిలో దూకి యువకుడి ఆత్మహత్య

దండేపల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట పట్టణం మహాలక్ష్మివాడ చెందిన భూమి విష్ణువర్ధన్(22) అనే యువకుడు కడుపు నొప్పి భరించలేక దండేపల్లి మండలం గూడెం గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఎస్సై తైసోనోద్దీన్. తెలిపారు. బాధిత కుటుంబసభ్యులు, ఎస్సై కథనం ప్రకారం..విష్ణువర్ధన్ కొంతకాలంగా కడుపునొప్పితో బాధ పడుతున్నాడు. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా నయం కాలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం సాయంత్రం ఇంటి నుంచిబయటికి వెళ్లాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మంచిర్యాల జగిత్యాల జిల్లాల సరిహద్దులో గూడెం గోదావరి వంతెన వద్ద బైక్ పెట్టి ఉండటాన్ని గుర్తించిన పోలీసులు గోదావరిలో గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం ఉదయం గోదావరిలో విష్ణువర్ధన్ మృతదేహాన్ని వెలికి తీసి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. విష్ణువర్ధన్ ఆరు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడని కుటుంబసభ్యులు తెలిపారు. కడుపు నొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డట్లు మృతుడికి అన్న మణిదీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

స్తంభంపై నుంచి పడిన లైన్‌మెన్‌కు గాయాలు

లక్షెట్టిపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని ఊత్కూర్ చౌరస్తాలో విద్యుత్ స్తంభంపై నుంచి పడి లైన్‌మెన్ రాజమౌళికి మంగళవారం తీవ్ర గాయాలయ్యాయి. విధి నిర్వహణలో భాగంగా లైన్‌మన్ మరమ్మతుల కోసం ఎల్‌సీ తీసుకుని పోల్ ఎక్కి మరమ్మతులు చేస్తున్నాడు. దాని పైన ఉన్న శాంతాపూర్ సబ్ స్టేషన్ నుంచి వచ్చే 33కేవీ లైన్ ప్రమాదవశాత్తు చేతికి తగలడంతో షాక్ తగిలి స్తంభం పైనుంచి కిందపడ్డాడు. స్థానికులు సీపీఆర్ చేయడంతో లైన్‌మెన్ స్పృహలోకి వచ్చాడు. అనంతరం అంబులెన్సులో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

టేకు చెట్లు నరికివేత

కాసిపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోమటిచేనుకు చెందిన దుర్గం వెంకటస్వామికి చెందిన టేకు చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారు. వెంకటస్వామి వరిపేట శివారులోని తన 4 ఎకరాల సాగు భూమిలో 20 ఏళ్ల క్రితం వంద టేకు చెట్లను నాటుకున్నాడు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 10 టేకు చెట్లను నరికి ధ్వంసం చేశారని, దీంతో తాను తీవ్రంగా నష్టపోయానని వాపోయాడు. ఈ విషయంపై కాసిపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు. తనకు న్యాయం చేయాలని కోరాడు.

సింగరేణి సమాచారం

విధులకు తప్పనిసరిగా హాజరవ్వాలి


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

శ్రీరాంపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు విధులకు తప్పనిసరిగా హాజరవ్వాలని ఏరియా ఇన్‌చార్జి జీఎం రాజేందర్ సూచించారు. ఇందారం 1ఏ, ఇందారం ఓసీపీ, ఏరియా వర్క్‌షాప్, ఏరియా స్టోర్స్‌కు, టింబర్‌యార్డులతో పనిచేస్తూ విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగులకు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. 2024లో కనీసం 100 మస్టర్లు కూడా చేయకపోవడం సరికాదన్నారు. ఇక నుంచి ప్రతి నెల 20 చొప్పున హాజరు ఉండాలని సూచించారు. ఉద్యోగాన్ని కాపాడుకుంటూ సంస్థ అభివృద్ధికి పాటుప డాలని కోరారు. 27 మంది ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ టు జీఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, డీజీఎం (పర్సనల్) అరవిందరావు, డిప్యూటీ సీఎంఓ డాక్టర్ రమేష్‌బాబు, డీవైపీఎం రాజేశ్, సంక్షేమాధికారులు రమేష్, రామాచారి, సీనియర్ అసిస్టెంట్ అఖిల, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో స్కూల్ బస్సు ఏర్పాటు చేయాలి

రామకృష్ణాపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఆధ్వర్యంలో స్కూల్ బస్సును సింగరేణి ప్రాంతమైన రామకృష్ణాపూర్ మంచిర్యాల, శ్రీరాంపూర్, జైపూర్, మందమర్రి ప్రాంతాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని మంగళవారం ఆసుపత్రి డిప్యూటి సీఎంవో ప్రసన్న కుమార్‌కు సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమంలో భాగంగా సింగరేణి యాజమాన్యం అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఏరియా ఆసుపత్రి వైద్యుల పిల్లలు సైతం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మందమర్రి జీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించాలంటూ బ్రాంచి అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాజేంద్రప్రసాద్, ప్రశాంత్, ఏరియా ఆసుపత్రి సీఐటీయూ పిట్ కార్యదర్శి శ్రీకాంత్, మహిళా నాయకురాలు మల్లీశ్వరి పాల్గొన్నారు.

యాజమాన్యం సమస్యలు పరిష్కరించాలి

మందమర్రిటౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యలను యాజమాన్యం పరిష్కరించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ తెలిపారు. కేకే ఓసీపీలో మంగళవారం కార్మికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ ఉత్పత్తి లక్ష్యానికి 5 రోజుల సమయం ఉన్నందున నాణ్యమైన ఉత్పత్తి పరికరాలను అందజేస్తే ఉత్పత్తిని అధిగమించేందుకు వీలుంటుందన్నారు. కేకే ఓసీపీ మేనేజర్ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, మహిళ కార్మికులకు మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఓసీపీ కార్మికులకు వడదెబ్బ తగలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, కార్మికులకు మజ్జిగ పంపిణీ చేయాలన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం తమయూనియన్ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కంది శ్రీనివాస్, సోంశెట్టి రాజేశం, ఆర్నకొండ అంజనేయులు, సత్యనారాయణ, బానయ్య, గాండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.


కేకే ఓసీపీలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

పేలుళ్లకు కూలుతున్న ఇళ్లు


దుబ్బగూడెంలో కూలిన ఇల్లు

కాసిపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కళ్యాణిఖని మెగా ఓసీపీలో ముంపునకు గురైన దుబ్బగూడెంలో ఇళ్లు కూలిపోతున్నాయి. కేకే ఓసీపీలో పేలుళ్లకు ఇళ్ల గోడలు బీటలు వారి కూలిపోతుండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం దుబ్బగూడెంలోని ఓ మహిళ ఇల్లు కూలిపోయింది. కుటుంబీకులు ఇంట్లో నుంచి బయటకు రావడంతో ప్రమాదం తప్పింది. ఓసీపీ భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకపోవడంతో పాటు ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ప్లాట్లను ఇవ్వడం లేదని స్థానికులు చెబుతున్నారు. అధికారులు, స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

తప్పుడు రిపోర్టుపై ఫిర్యాదు చేస్తాం

శ్రీరాంపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఇందారం 1ఏ గనిలో ఈ నెల 13న గనిలో జరిగిన ప్రమాదం విషయంలో తప్పుడు రిపోర్టు రాసిన అధికారులపై డీజీఎంఎస్, సింగరేణి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్‌ఎంఎస్ కేంద్ర కమిటీ నాయకుడు తిప్పారపు సారయ్య, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వి. అనిల్ రెడ్డి, కార్యదర్శి పొన్నగంటి అశోక్ అన్నారు. యూనియన్ కార్యాలయంలో మంగళవారం వారు మాట్లాడారు. గత రెండేళ్లుగా గనిలో ప్రమాదాలు జరుగుతున్నా కొంతమంది అధికారులు రిపోర్టులు రాయకుండా సొంత ఖర్చులతో కార్మికులకు వైద్యం చేయిస్తున్నారని తెలిపారు. దీనివల్ల కార్మికులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాలను వ్యతిరేకించే వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు ఇలా జరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో దుర్గం లక్ష్మణ్, నామాల శ్రీనివాస్, కొల్లూరి శ్రీనివాస్, సురేష్, రమేష్, మహేష్ పాల్గొన్నారు.

సర్ఫేస్ జనరల్ మజ్దూర్ ఖాళీలు భర్తీ చేయాలి


కార్మికులతో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

శ్రీరాంపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): సర్ఫేస్ జనరల్ మజ్దూర్ ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా అన్నారు. మంగళవారం ఆర్‌కే 5 గనిని సందర్శించి ఉద్యోగులతో మాట్లాడారు. గతేడాది యాజమాన్యం 108 సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పోస్టులు భర్తీ చేశారని, అందులో కొంతమంది కార్మికుల బేసిక్ తగ్గిందన్నారు. ఈ కారణంగా కొందరు తమ పాత కేటగిరీల్లోకి వెళ్లారని, దీంతో కొన్ని ఖాళీలు ఏర్పడ్డాయన్నారు. వాటితో పాటుగా ఈ ఏడాదికి సంబంధించిన ఖాళీలను సైతం భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, జీఎం కమిటీ చర్చల ప్రతినిధులు ప్రసాద్‌రెడ్డి, గొల్లపల్లి రాంచందర్, పిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగారావు, నాయకులు అఫ్రోజ్‌ఖాన్, సురేష్, సత్తిరెడ్డి, జీవీరావు, మధునయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తీసుకోవల్సిన జాగ్రత్తలు

- వరి, పత్తి పంటలకు ఇచ్చిన ప్రాధాన్యత పప్పు దినుసుల సాగుకు ఇవ్వాలి.
- గరిష్ఠ మద్దతు ధరకు మార్కెట్ రిటేల్ ధరకు అంతరాన్ని తగ్గించాలి.
- కొనుగోళ్ల పర్యవేక్షణకు ఉన్నతస్థాయి కమిటీని నియమించాలి.
- పప్పుదినుసుల సాగుకు రైతులు దూరంగా ఉండటానికి కారణం ఉత్పత్తి తక్కువగా ఉండటమే. అధిక దిగుబడలు సాధించే వంగడాలను అభివృద్ధి చేయాలి.
- దిగుబడులను పెంచడం సహా స్వల్పకాలిక రకాలను రూపొందించడంపై దృష్టి సారించాలి.
- ప్రభుత్వాలు మద్దతు ధర ప్రకటనతోనే ఆగి పో కూడదు. వరి గోధుమల్లాగా భారత ఆహార సంస్థ వీటిని సేకరించాలి.
- నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి.
- వర్షాధార వరి సాగు చేసే ప్రాంతాల్లో పప్పు దినుసులను ప్రోత్సహించాలి.
- పత్తిలో అంతర పంటగా సాగు చేసేలా చూడాలి.

నాడు పుట్ల కొద్ది పండేటివి

మానెపల్లి బాపు, నెన్నెల



నాడు కందులు, పెసలు, శనగలు పుట్ల కొద్ది పండేటివి. ఇప్పుడు తిందామంటే దొరుకుత లేవు. చెరువులు, కుంటల శిఖాల్లో ఊరంత ఒకటై శనగలు వేసే టోల్లు. అట్ల పప్పు దినుసులు పండించే కాలం పోయింది. అందరు పత్తి పంటకు ఎగబడ్డరు. ఏడ చూసిన పత్తే కనిపిస్తున్నది. ఇంటి పెరళ్లల్లో కూడా పత్తి పెడుతున్నరు. పైసల కోసం పండించే పంటలు ఎప్పటికి మంచిది కాదు.

భారీగా తగ్గిన పప్పు దినుసుల సాగు

- ఆహారభద్రతకు ముప్పు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న నిపుణులు
- జిల్లాలో యాసంగిలో సాగైంది 186 ఎకరాలే

నెన్నెల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : వాణిజ్య పంటలు సంప్రదాయ సాగును వెనక్కు నెట్టేస్తున్నాయి. చాలా ఏళ్లు స్థిరంగా ఉన్న పప్పు దినుసుల దిగుబడులు కొన్నేళ్లుగా క్షీణిస్తూ వస్తున్నాయి. జిల్లాలో యాసంగి పంటలన్నీ కలిసి 1,12,263 ఎకరాల్లో సాగు కాగా పప్పు దినుసు లను మాత్రం 186 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. జనాభా అవసరాలకు అనుగుణంగా ఆహారోత్పత్తి పెరగడం లేదు. మాంసాహారంతో సంబంధం లేకుండా పోషకాలను అందించే పప్పుదినుసుల సాగు గణనీయంగా తగ్గింది. జిల్లాలో మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తితో పోల్చుకుంటే పప్పుదినుసుల ఉత్పత్తి శాతం అతి తక్కువగా ఉంది. పప్పు దినుసుల సాగు కనిష్ట స్థాయికి పడిపోవడంతో ఆహారభద్రతపై ప్రభావం చూపుతోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాబోయే వానాకాలం సీజన్‌లో పప్పుదినుసుల సాగు విస్తీర్ణం పెంచేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది.

గణనీయంగా తగ్గిన సాగు విస్తీర్ణం

గతంలో పప్పు దినుసుల సాగులో జిల్లా అగ్రభాగాన ఉండేది. 15 ఏళ్ల కిందట దాదాపు 40 వేల ఎకరాల్లో సాగయ్యే పప్పుదినుసుల సాగు ప్రస్తుతం వెయ్యి ఎకరాలు దాటడం లేదు. ఒకప్పుడు జిల్లాలోని ప్రాణహిత, గోదావరి పరివాహక ప్రాంతాల్లో సాగైన పప్పుదినుసుల పంట క్రమంగా తగ్గుతూ వచ్చింది. పత్తి, మిరప, పొద్దు తిరుగుడు తదితర వాణిజ్య పంటల వైపు రైతులు మళ్లడంతో పప్పుదినుసుల సాగుపై తీవ్ర ప్రభావం పడింది. అప్పట్లో జిల్లాలో కంది, శనగ, మినుములు, పెసర వంటి పప్పు దినుసులు విరివిగా పండించే వారు. ఇప్పుడు సాగు చేస్తున్న పంట జనాభా అవసరాలతో పోల్చితే పండిస్తోంది అతి తక్కువ. అవసరానికి సరిపడ ఉత్పత్తి లేక పోవడంతో పప్పు దినుసులను దిగుమతి చేసుకోక తప్పడం లేదు.

కంది మినహా మినుము, పెసర, శనగ లాంటి పప్పు దినుసుల సాగు సమయం తక్కువే. పెట్టుబడులు కూడా అంతంతమాత్రంగానే ఉంటాయి. కాని వాణిజ్య పంటలతో పోల్చుకుంటే రైతులకు లాభాలు తక్కువగా వస్తుడటంతో పప్పు దినుసుల సాగుపై మొగ్గు చూపడం లేదు. ఏటా జిల్లాలో పప్పు దినుసుల ఉత్పత్తి తగ్గి పోతుండటం పట్ల వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని ప్రభుత్వం

పప్పుదినుసులు పండించడంలో ఉన్న ఇబ్బందులతో రైతులు సాగుకు అంతగా మొగ్గు చూపడం లేదు. మార్కెట్ పరంగా పంటకు ప్రోత్సాహకాలు అందిస్తేనే పప్పుదినుసుల సాగు పెరుగుతుందని నిపుణులంటు న్నారు. ఆహార భద్రత కోసం తీసుకు వచ్చిన హరిత విప్లవం కూడా వ్యవసాయ విధానంలో భాగమైన పప్పుదినుసులను దూరం చేసింది. భారీ ప్రాజెక్టులు, చెరువుల నిర్మించిన తరువాత భూములన్నీ వరి పంటకు మారిపోయాయి. సాగులో పప్పు దినుసులకు ప్రా ముఖ్యత లేకుండా పోతోంది. పరిశోధన, సాంకేతిక విషయాల్లో ప్రోత్సాహం కనిపించడం లేదు. అపరాల్లో సైతం జీవవైవిద్యం తగ్గిపోతోం దన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. కనీసం 30 శాతం వృద్ధి పెంచడానికి అ వకాశం ఉన్నప్పటికి ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదనే ఆరోపణలున్నాయి. కేవలం పది శాతమే అధి కారిక ఆమోదం పొందిన విత్తనాలు వాడుతున్నారు. విత్తన సంస్థలు పప్పు దినుసుల హైబ్రీడ్ రకాలను ఉత్పత్తి చేయడం లేదు. కందికి మాత్రమే హైబ్రీడ్ రకాలున్నాయి.

సర్కారు పప్పు దినుసుల ఉత్పత్తిని పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. 20 ఏళ్లుగా హెక్టారుకు ఆరు క్వింటాళ్ల సగటు దిగుబడి మాత్రమే వస్తోంది. వరి దిగుబడి మాత్రం రెట్టింపైంది. పప్పుదినుసులకు మార్కెట్ నుంచి సరైన రక్షణ లేదు. రిటైల్ మార్కెట్లో ఉన్న ధరకు హోల్‌సేల్ మార్కెట్లో ఉన్న ధరలకు వ్యత్యాసం పొంతన లేకుండా ఉంటోంది. వానాకాలం పండించిన కందులను అమ్ముకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. జిల్లాలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. ఆ విషయాన్ని పాలకులు సరిగ్గా పట్టించుకోవడం లేదు. అధికారులు రైతులను చైతన్య పర్చడం లేదనే ఆరోపణలున్నాయి.

ఎల్‌ఆర్‌ఎస్ కష్టాలు..!

(5వ పేజీ తరువాయి)

ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. మరోవైపు దరఖాస్తుల్లో నదులు, వాగుల బఫర్ జోన్ల వెరిఫికేషన్ ప్రక్రియ కూడా సకాలంలో పూర్తికాక రిజిస్ట్రేషన్లకు ఆటంకం ఏర్పడుతోంది. ఎల్‌ఆర్‌ఎస్ ప్రవేశపెట్టడం ద్వారా జమయ్యే ఫీజులతో ఖజానా నింపుకోవాలని భావించిన ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోగా, వినియోగదారులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

సమీపిస్తున్న రాయితీ గడువు..

ఎల్‌ఆర్‌ఎస్‌కు విధివిధానాలు రూపొందించిన ప్రభుత్వం మార్చి 31 లోపు నిర్ణీత క్రమబద్ధీకరణ చార్జీలు, ఓపెన్ స్పేస్ కంట్రిబ్యూషన్ చార్జీలు చెల్లించిన పక్షంలో సంబంధిత ఫీజుల్లో వన్‌టైం సెటిల్‌మెంట్ కింద రూ. 25 శాతం రాయి ఇవ్వనున్నట్లు ప్రకటిం చింది. ప్రభుత్వం ప్రకటించిన మేరకు పెద్ద మొత్తంలో ఆదా అవుతుండటంతో గడువులోపు దరఖాస్తు చేసేందుకు పెద్ద సంఖ్యలో వినియోగదారుల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. అయితే వెబ్‌సైట్‌లో తలెత్తిన సమస్యల కారణంగా రిజిస్ట్రేషన్లు సక్రమంగా జరుగకపోగా ఈ నెల 31తో రాయితీ గడువు ముగుస్తుంది. దీంతో ప్రభుత్వం ప్రకటించిన మేరకు రాయితీ పొందే అవకాశం వినియోగదారులు కోల్పోయే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెండు రోజుల క్రితం మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ రాయితీ గడువు ఈ నెల 31తోనే ముగు స్తుందని, గడువు పెంచే ప్రసక్తిలేదని తేల్చి చెప్పారు. ఓ వైపు గడువు సమీపిస్తుండటం, మరోవైపు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో విని యోగదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం స్పందించి వెబ్‌సైట్‌లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించడం ద్వారా రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలని వినతి

తాండూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సెయింట్ థెరిస్సా ఇంగ్లీష్ మీడియం పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ మానవ హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు మంగళవారం ఎంఈవో మల్లేశంకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ఫీజులు కట్టలేదని విద్యార్థులను ఎండలో బయట నిలబెడుతూ ఇబ్బందులకు పాఠశాల యాజమాన్యం గురి చేస్తుందన్నారు. ఈ పాఠశాలకు హాస్టల్ అనుమతి లేకపోగా చాలా మంది విద్యార్థులు హాస్టల్‌లో ఉంటున్నారని, వీరి బాగోగులు సరిగ్గా చూడడం లేదన్నారు. వెంటనే పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

భూసమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి



ఇరువర్గాలతో మాట్లాడుతున్న తహసీల్దార్, ఎస్సై

భీమిని, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో నెలకున్న భూసమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ బికర్ణ దాస్ సూచించారు. మంగళవారం మండలంలోని చిన్నగుడిపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గతంలో ప్రజాపాలనలో భాగంగా వచ్చిన భూ సమస్యను చిన్నగుడిపేట గ్రామానికి చేరుకోని ఇరువర్గాలతో మాట్లాడి పరిష్కరించారు. రైతులు సామరస్యంగా ఉన్నప్పుడే భూ సమస్యలు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్ కుమార్, ఆర్ఐ వెంకటేష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

'బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలి'

రామకృష్ణాపూర్, మార్చి25(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్‌పై కేసునమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మంగళవారం పట్టణ బీఆర్‌ఎస్ నాయకులు ఎస్‌ఐ రాజశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, సీనియర్ నాయకులు జాడి శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రామిడి కుమార్, గడ్డం రాజు, టైలర్ రాజు, మల్లయ్య, ఓదెలు, తిరుపతి, యువ నాయకులు అరుణ సతీష్ ఉన్నారు.

చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేయాలి

నెన్నెల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : ఉచిత చేప పిల్లలకు బదులు సొసైటీల ఖాతాల్లో నగదు బదిలీ చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మత్స్యకారుల సంఘం జిల్లా కార్యదర్శి బోడెంకి చందు అన్నారు. మండలంలోని ఆవడంలో మంగళవారం నిర్వహించిన మత్స్యకారుల సమావేశంలో చందు మాట్లాడారు. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంతో కాంట్రాక్టర్లు లబ్ధిపొందారని అన్నారు. ఉచితానికి బదులు సొసైటీలకు నగదు అందజేస్తే వారే నాన్యమైన చేప పిల్లలు కొనుగోలు చేసుకుంటారని అన్నారు. మండల నాయకులు గుమ్ముల ఆశన్న, రాజేందర్, పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ



సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్

జైపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : సీసీ కెమెరాలతోనే నేరాలను నియంత్రించవచ్చని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పౌనూరు ఎక్స్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన 5 సీసీ కెమెరాలను ఏసీపీ ప్రారంభించి మాట్లాడారు. సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, ప్రతి ఒక్కరు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఎస్‌ఐ శ్రీధర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

వార్షిక రుణ లక్ష్య సాధనకు సమన్వయంతో కృషి చేయాలి

కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో బ్యాంకు అధికారులతో రుణ లక్ష్య సాధనపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో డిసెంబరు 2024 వరకు పంట రుణం కింద 1295 కోట్ల రూపాయలు, వ్యవసాయ రంగానికి 1980 కోట్ల రూపాయలు అందించామన్నారు. సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు 460 కోట్లు, గృహ నిర్మాణ రుణాల లక్ష్యం 280 కోట్లు, విద్యా రుణాలు 20 కోట్లు, ప్రాధాన్యాత రంగాల కింద 2522 కోట్లు మంజూరు చేశామన్నారు 5,672 స్వయం సహాయక సంఘాలకు 574 కోట్లు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలు 320 కోట్లు సాధించామన్నారు. అలాగే జిల్లాకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం మంజూరైందని త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. లీడ్ డిస్టిక్ మేనేజర్ తిరుపతి, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఏజీఎం డెబొజిత్‌బౌరా, నాబార్డు డీడీఎం అబ్దుల్ రవూఫ్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ మురళీమోహన్‌రావు, ప్రాల్గొన్నారు.



వార్షిక రుణ బుక్‌ను రిలీజ్ చేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

●జిల్లాలోని మున్సిపాలిటీల ఆదాయ వనరులను అభివృద్ధి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ చాంబర్‌లో కమిషనర్‌లతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వాణిజ్య, వ్యాపార సంస్థల పన్నులతో పాటు ట్రేడ్ లైసెన్స్‌లను, ఆస్తి పన్నులను వంద శాతం వసూలు చేయాలన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, చేయించుకోవడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో లింగ నిర్ధారణ చట్టరీత్య నేరం పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం లింగ నిర్ధారణ నిషేధ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్ర మంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి అర్పితమారంరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ పాల్గొన్నారు.

ఒకే దేశం ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలి

వేమనపల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : భారతదేశం మరింత అభివృద్ధి చెందాలంటే అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఒకటేసారి నిర్వహించుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం వేమనపల్లిలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమంపై అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒకే దేశం ఒకే ఎన్నిక రాజకీయ ఆర్థిక పరిపాలన సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా ఉంటుందని తెలిపారు.

●మండలంలోని ముల్కలపేట గ్రామానికి చెందిన నగునూరి రమేష్, గొండె రాజన్న, నాగారం గ్రామానికి చెందిన ముల్కల రాములు, వేమనపల్లికి చెందిన ఎల్లయ్యలు బీజేపీలోచేరగా వారికి జిల్లా అధ్యక్షుడు కండువాలు కప్పి ఆహ్వానించారు. బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీకాంత్, లక్ష్మణ్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వీనర్ చరణ్‌రాజ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, పాల్గొన్నారు.

చెన్నూరు: మండలంలోని కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర రాజశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై అవగాహన కల్పించారు. బీజేపీ జల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల దేశంలో ఆర్థిక అభివృద్ధి, సమయం ఆదా అవుతుందన్నారు. మండల జనరల్ సెక్రటరీ రాంబాబు, నాయకులు రాపర్తి వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, రామయ్య, బాపు, బైరిభూమాగౌడ్ పాల్గొన్నారు.

భీమిని : దేశమంతా ఒకే సారి ఎన్నికలు జరిగితే ఎన్నికల వ్యయం తగ్గి దేశం అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ జీడ్పీటీసీ కొయ్యల ఏమాజీ అన్నారు. మండలంలోని మల్లీడి గ్రామంలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండల అధ్యక్షుడు కొంక సతస్యనారాయణ, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, కేశవరెడ్డి, ఆజ్మీరా శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్

కన్నెపల్లి : ఒకే దేశం ఒకే ఎన్నికతో దేశం అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ అన్నారు. మంగళవారం కన్నెపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు రామయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. నాయకులు సత్యనారాయణ, గోవర్ధన్, కేశవరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి

భీమిని, మార్చి 25(ఆంధ్రజ్యోతి) : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని ఎస్సై విజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం భీమిని పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజారం గ్రామంలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సేవా సమితి అధ్యక్షుడు పోతురాజుల లక్ష్మణ్, నిర్వాహకులు మధు, చిరంజీవి, బాపు, పోలీసులు, పాల్గొన్నారు.

బాలిక సంక్షేమంపై అవగాహన

కోటపల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : బాలికల సంక్షేమం, వివిధ పథకాలు, మహిళ సాధికారతపై మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ, జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలల్లోని బాలికలకు జిల్లా మహిళ సంక్షేమ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. బేటి బచావో బేటి పడావో, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చట్టం, లింగ వివక్షత, బాల్య వివాహాల నిరోధక చట్టం, సైబర్ క్రైమ్, మహిళ హెల్ప్‌లైన్, సఖి సర్వీసెస్, డిజిటల్ ఎడ్యుకేషన్, పోలీసుల హెల్ప్‌లైన్, పోక్సో యాక్టు, సుకన్య స మృద్ధి యోజనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కృష్ణమూర్తి, కేజీబీవీ ఎస్‌వో హరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు వాహనాల వేలం

బెల్లంపల్లి, మార్చి25(ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి పరిధిలోని వివిధ ఎక్సయిజ్ నేరాలలో పట్టుబడ్డ వాహనాలకు ఈ నెల 27న వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎక్సయిజ్‌సీఐ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాట ఎక్సయిజ్ కార్యాలయం ఆవరణలో ఉదయం పదిగంటలకు ఉంటుందని పాల్గొనేవారు వాహన విలువలో 50శాతం ఈఎండీ ముందస్తు చెల్లించాలని పేర్కొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ

చెన్నూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని శార్వాణీ పాఠ శాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ మేడ శ్రావణ్‌రెడ్డి తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశం కోసం మేడ సనాతని, జోడు హిమాన్షులు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను సీఐ దేవేందర్‌రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

వైద్యుడికి ఘన సన్మానం

దండేపల్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలం తాళ్లపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం జిల్లా స్థాయిలో పీహెచ్‌సిలో మొదటిస్థానంలో నిలిచిన వైద్యాధికారి డాక్టర్ క్రాంతి కుమార్‌ను ఘనంగా సన్మానించారు. మండల మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో క్రాంతికుమార్‌ను ఘనంగా సత్కరించారు. మాలమహానాడు మండల అధ్యక్ష కార్యదర్శులు దయాకర్, సంతపూరి రాజన్న, సంఘం నాయకులు రావల్లి వసంత్‌కుమార్, శ్రీనివాస్, పర్స మోహన్‌దాస్, దయాకర్ పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల నిరసన

లక్షెట్టిపేట, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఊత్కూర్ చౌరస్తాలో మంగళవారం ఆశా కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేసారు. ఆశా కార్యకర్తల సంఘం జిల్లా కార్యదర్శి శోభ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలపై లాఠీ చార్జీని తీవ్రంగా ఖండించారు. తమ నాణ్యమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో మండలంలోని ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కన్నెపల్లి : న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండలంలోని ఆశా కార్యకర్తలు కన్నెపల్లి లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యలను పరిష్కరించాలని మంత్రులను కలవడానికి వెళ్తున్న ఆశా కార్యకర్తలను అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమన్నారు. మండలంలోని గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ నేత కార్మికుడిగా శంకరయ్య

నెన్నెల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : కుశ్నపల్లి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు లిక్కి శంకరయ్యకు ఉత్తమ నేత కార్మికుడిగా పురస్కారం లభించింది. సెంట్రల్ టస్సర్ రిసెర్చ్, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, సెంట్రల్ సిల్క్‌బోర్డ్ రాంచీ, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా చెన్నూరులో మంగళవారం నిర్వహించిన దసిలి పట్టు కృషి మేళాలో కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

నాణ్యమైన టస్సర్ వస్త్రాలను మగ్గంపై అధిక ఉత్పిత్తి సాధించినందుకు ఆయనకు గౌరవం దక్కింది.

దరఖాస్తుల ఆహ్వానం

నెన్నెల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ యంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీపై అందజేసే యంత్రాలు, పనిముట్ల కోసం మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని భీమిని సహాయ వ్యవసాయ సంచాలకులు సురేఖ కోరారు. డివిజన్‌లోని నెన్నెల, భీమిని, కన్నెపల్లి, వేమనపల్లి మండలాలకు 60 యూనిట్లు మంజూరైనట్టు చెప్పారు.

మండలానికి 22 పరికరాలు

కోటపల్లి: మండలానికి మొత్తం 22 పరికరాలు కేటాయించారని మండల వ్యవసాయాధికారి సాయి కృష్ణ తెలిపారు. 5 రోటోవేటర్లు, కల్టీవేటర్స్, కేజీవీల్స్, బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ ఆపరేటర్ స్ప్రే యర్స్, సీడ్ కమ్ ఫర్టీడ్రిల్ పరికరాలు ఉన్నాయన్నారు. మహిళ రైతులు 31లోగా వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

మందమర్రిరూరల్ : మండలంలోని మహిళ రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నట్లు వ్యవసాయాధికారి కిరణ్మయి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మహిళ రైతులు మండల వ్యవసాయ కార్యాలయం, ఏఈవోలను సంప్రదించాలన్నారు.

రక్తం కొరత లేకుండా చూడాలి

మందమర్రిటౌన్ : జిల్లాలో తలసేమియా సికిల్ వ్యాధితో 900 మంది బాధపడుతున్నారని, మంచిర్యాలలోని బ్లడ్ బ్యాంకులో రక్తనిల్వలు పెద్ద మొత్తంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తలసేమియా సికిల్ సెల్ రాష్ట్ర నాయకుడు కాసర్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ వ్యాధి ఉన్న వారికి ప్రతి నెల రెండు సార్లు రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛంద సంస్థలు, కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు.

సంక్షిప్త సమాచారం

రక్తదానం చేయాలి

కాసిపేట : సోమగూడెం కల్వరి మినిస్ట్రీస్‌లో బుధవారం నిర్వహించే రక్తదాన శిబిరంలో రక్తదాతలు పాల్గొని రక్తదానం చేయాలని మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం ఇన్‌చార్జి మధుసూదన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రక్త నిధి కేంద్రంలో రక్తం కొరత ఏర్పడి ఇబ్బందులు ఎదురవుతు న్నాయని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహానికి విరాళం

బెల్లంపల్లి: పట్టణంలోని 2వ వార్డులో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం మంగళవారం రూ.5వేలను బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్ విరాళం అందజేశారు. అలీభాయ్, వెంకటేశ్, రాజలింగు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి స్పందన

భీమిని : మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ ఆవరణలో మంగళవారం ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరిలక్ష్మణ్, శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. దీనిలో బెల్లంపల్లికి చెందిన లయన్స్ క్లబ్ వైద్యులు అంజన్న వైద్య పరీక్షలు నిర్వహించి 17 మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేయిస్తామని ఎంపీపీ తెలిపారు ఎస్సై విజయ్‌కుమార్, భారాస సీనియర్ నాయకులు పోతురాజుల రాజయ్య, రమేష్, ఠాకూర్ జైస్వాల్ సింగ్, హరి సింగ్ పాల్గొన్నారు.

బోర్‌వెల్ పనులు ప్రారంభం

కాసిపేట : మండలంలోని సోమగూడెం(కే) పంచాయతీలో నీటి ఎద్దడిని నివారించేందుకు మంగళవారం బోర్‌వెల్ పనులను మాజీ సర్పంచు సాపాట్ శంకర్ ప్రారంభించారు. నాయకులు పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్ దుకాణాల తనిఖీ

భీమారం : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ, శ్రీరామ, గ్రోమోర్ సెంటర్, సాయిలక్ష్మీ, సుఫల ఫెర్టిలైజర్ దుకాణాలను మంగళవారం భీమారం ఎస్‌ఐ శ్వేత, మండల వ్యవసాయాధికారి సుధాకర్ తనిఖీ చేశారు. నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

రైతులకు అవగాహన

చెన్నూరు : మండలంలోని కిష్టంపేట గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వేసవి పశుగ్రాస పంటలు, పండ్ల తోటల యాజమాన్య పద్ధతులు, నానో యూరియా ఉపయోగాల గురించి శాస్త్రవేత్తలు వివరించారు.



రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:24 (బుధవారం సాయంత్రం)

సహర్: 4:58 (గురువారం ఉదయం)

నోరూరిస్తున్న తాటి ముంజలు..



నస్పూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారి పక్కన పలు చోట్ల తాటిముంజల అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందడానికి జనాలు వాటిపై ఆసక్తి కనబర్చుతున్నారు. వేసవి సీజన్‌లో మాత్రమే లభించే తాటి ముంజలను జనాలు ఇష్టంగా కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో వంద రూపాయలకు (డజను కండ్లు) నాలుగు కాయలు, ఒక్కొక్క ముంజకాయలో మూడు కండ్లు ఉంటాయి. చుట్టు పక్కల పల్లె ప్రాంతాల నుంచి ఇక్కడికి తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. ఆరోగ్యంతో పాటు చల్లదనం కలిగే ముంజలకు గిరాకీ పెరిగింది.

ఆకర్షిస్తున్న ఈత పండ్లు



దండేపల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలం వచ్చిందంటే మనకు ఈత పండ్లు కనిపిస్తుంటాయి. గ్రామీణ ప్రాంత వాసులకు వేసవి కాలం లో ప్రకృతి ప్రసాదించే ఫలాల్లో ఈత పండ్లు ఒక్కటి. ఈవి కర్జూర పండ్లను పోలి ఉంటాయి. ఈత చెట్లకు వేలాడుతూ చూడముచ్చటగా కనిపిస్తాయి. సహజసిద్ధంగా (విటమిన్ సీ)' అందించే ఈత పండ్లు దండేపల్లి మండలంలోని పలు గ్రామాల ప్రధాన రహదారుల పక్కన కనిపిస్తూ ఆకర్షిస్తుంటాయి. వాహనదారులు ఆగి మరీ వీటిని కోసుకుని తింటుంటారు.

వీవోఏల ముందస్తు అరెస్టు

లక్షెట్టిపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట ఐకేపీలో పని చేస్తున్న వీవోఏలను లక్షెట్టిపేట పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్టు అరెస్టు చేశారు. వీవోఏలు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ సెర్ప్ కార్యాలయం ముట్టడికి పిలుపున్విడంతో పోలీసులు హైదరాబాద్ తరలివెళ్లకుండా అరెస్టు చేయడాన్ని వీవోఏలు తీవ్రంగా ఖండించారు. ఈకార్యక్రమంలో వీవోఏలు లింగంపల్లి వెంకటేష్, రాములు ఉన్నారు.

కోటపల్లి : సమస్యల పరిష్కారానికి హైద్రాబాద్‌కు వెళ్తుండగా మంగళవారం మండల ఐకేపీ వీవోఏలను పోలీసులు ముందస్తుగా అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో సమస్యల పరిష్కారానికి హైద్రాబాద్‌కు వెళ్తున్నట్లు వీవోఏలు పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో వీవోఏలు సల్వాల నాగన్న, శ్రీనివాస్, రవి, మహేశ్వరి తదితరులు ఉన్నారు.

ఎటుచూసినా చెత్తాచెదారమే

- దుర్గంధంతో పల్లె ప్రజల అవస్థలు
- డ్రైనేజీలు లేక రోడ్లపైనే మురుగునీరు
- పట్టించుకోని అధికారులు

6

భారీగా తగ్గిన పప్పు దినుసుల సాగు

- ఆహారభద్రతకు ముప్పు

7



ఎల్‌ఆర్‌ఎస్ కష్టాలు..!

- వెబ్‌సైట్‌లో అనేక సమస్యలు
- ఆన్‌లైన్‌లో కానరాని గత చెల్లింపుల వివరాలు
- 25 శాతం రాయితీకి సమీపిస్తున్న గడువు
- మళ్లీ కొత్తగా ఫీజు చెల్లించక తప్పని పరిస్థితులు
- కార్యాలయాల చుట్టూ దరఖాస్తుదారుల ప్రదక్షిణలు

మంచిర్యాల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అనధికార లేఅవుట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరి స్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించడంతో ఆనందోత్సాహాల్లో మునిగితేలిన వినియోగదారులు ప్రస్తుతం అష్టకష్టాలు పడుతున్నారు. ఎల్‌ఆర్‌ఎస్‌కోసం విధివిధానాలు రూపొందించిన ప్రభుత్వం సంబంధిత వెబ్‌సైట్‌లో సమస్యలు నివారించకపోవడంతో రిజిస్ట్రేషన్లకు ఆటంకం ఏర్పడుతోంది. దీంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. 2020 చట్టం ప్రకారం.. నిబం ధనలను అనుసరించి ఏర్పాటు చేసిన వెంచర్లలోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రభుత్వం అనుమ తినివ్వగా గతనెల 20న జీవో నెంబరు 28ని కూడా విడుదల చేసింది. దీంతో రియల్‌ఎస్టేట్ వ్యాపారుల్లో ఆనందం వెల్లివిరియగా, నాలుగేళ్ల అనంతరం ఇక రిజిస్ట్రేషన్లు అవుతాయనే భావనలో ఉన్నారు. తీరా వెబ్‌సైట్‌లో నెలకొన్న సమస్యల కారణంగా రిజిస్ట్రేష న్లు నిలిచిపోవడంతో వారంతా నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీల్లో అక్రమ లేఅవుట్లు, రిజిస్ట్రేషన్లు లేని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు 2020 సెప్టెంబర్ 1న అప్పటి ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. ఇందులో భాగంగా 26 ఆగస్టు 2020లోపు సేల్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసిన లేఅవుట్ యజమానులు, ప్లాట్ల ఓనర్లకు ఎల్‌ఆర్‌ఎస్‌కు అవకాశం కల్పించింది. అందులోని లే అవుట్ నిబంధనలను సవరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఎల్‌ఆర్‌ఎస్ సైట్‌లో సమస్యలతో జాప్యం....

సవరణలతో ఎల్‌ఆర్‌ఎస్‌ను ప్రకటించిన ప్రభుత్వం...దానికి ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను కూడా ఏర్పాటు చేసింది. అయితే ఆ వెబ్‌సైట్‌లో నెలకొన్న సమస్యల కారణంగా రిజిస్ట్రేషన్లకు తీవ్ర ఆటంకం ఎదురవుతోంది. గత ప్రభుత్వ హయాంలో ఎల్‌ఆర్ఎస్-2020 ప్రవేశపెట్టినప్పుడు చాలామంది వినియోగదారులు నిర్ణీత ఫీజు చెల్లించారు. ఒక్క ప్లాట్ అయితే రూ. వెయ్యి, వెంచర్ అయితే రూ. 10వేల చొప్పున ఫీజు నిర్ణయించగా రిజిస్ట్రేషన్లకు ఆసక్తిగల వినియోగదారులు పెద్దసంఖ్యలో అప్పట్లో చెల్లించారు. ఒక్క మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్‌కు సంబంధించినవే వేలల్లో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. దాదాపు నాలుగేళ్లు గడిచిన తరువాత మళ్లీ ఎల్‌ఆర్‌ఎస్ తెర పైకి రావడంతో తాము చెల్లించిన ఫీజు తిరిగి వినియోగంలోకి వస్తుందని రియల్టర్లు, వినియోగదారులు సంతోషించారు. అయితే ఎల్‌ఆర్‌ఎస్ వెబ్‌సైట్‌లో నెలకొన్న సమస్యల కారణంగా గతంలో చెల్లించిన ఫీజులు ఏవీ కూడా కానరాకపోవడంతో సబ్‌రిజిస్ట్రార్‌లు సంబంధిత ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసేందుకు అంగీకరించడం లేదు. దీంతో గతంలో చెల్లించిన ఫీజులన్నీ వృధా అయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో అత్యవసరం ఉన్న వారు మళ్లీ ఫీజులు చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకోవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇదిలా ఉండగా కొత్తగా ఆన్‌లైన్‌లో చెల్లించిన ఫీజు కూడా సైట్‌లో చూపించకపోవడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నత్తనడకన కొనసాగుతోంది. జిల్లాలో మంచిర్యాల, లక్షెట్టిపేటలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో నిత్యం సగటున నాలుగైదు డాక్యుమెంట్లు కూడా కాకపోవడమే దీనికి నిదర్శనం. అవి కూడా డాక్యుమెంట్ నుంచి డాక్యుమెంట్‌కే తప్ప.... వెంచర్లలోని..

(తరువాయి 7లో)

నాయీబ్రాహ్మణ సంఘం..
జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం

గర్మిళ్ల, మార్చి25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక మంచిర్యాల జిల్లా నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి గొంగుల శ్రీనివాస్‌నాయి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి జంపాల మనోహర్ నాయి, తెలంగాణ నాయిబ్రాహ్మణ సమైక్య సంఘం అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్ననాయి, ధర్మపురి నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు అమరపెల్లి నారాయణల ఆధ్వర్యంలో ప్రమాణాస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అయిరిపెల్లి వెంకన్ననాయి, ప్రధాన కార్యదర్శి చంద్రయ్యానాయి, గౌరవ అధ్యక్షులు సందిల్ల శంకర్ నాయి, యువజన జిల్లా అధ్యక్షులు సత్యం నాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌నాయి పాల్గొన్నారు.

ఒత్తిడి చేయకుండా పన్ను వసూలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నేతకానీ మహర్ సంఘం నాయకులు

నస్పూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ అధికారులు ఇంటి పన్నుల బకాయిలు వసూలలో ఒత్తిడి చేయకుండా, ఇబ్బందులు పెటకుండా ప్రజల నుంచి పన్నులు వసూలు చేయాలని నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ దుర్గం నర్సయ్య అన్నారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇటీవల మంచిర్యాల పట్టణంలో దుర్గం స్వామి అనారోగ్యంతో ఉన్న కారణంగా ఇంటి పన్ను చెల్లించలేదన్నారు. ఇంటి పన్ను వసూలు కోసం ఇబ్బంది పెట్టాడం సరైందకాదని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గోళ్ల రాయమల్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామెర ప్రకాష్, నాయకులు అనపర్తి యువరాజ్, రాంబాబు, శ్రీనివాస్, జాడి ఏసయ్య, మురళి, కామెర అనూష, గోపాల్, లక్ష్మన్ పాల్గొన్నారు.

మహా ప్రస్థానం నిర్మాణానికి..
స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చాం



మాట్లాడుతున్న మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ

మంచిర్యాలక్రైం, మార్చి25 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల గోదావరి రోడ్డులో నిర్మించిన మహాప్రస్థానం నిర్మాణం కోసం విరాళాలు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చామని కుల సంఘాల నేతలు, మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు బెదిరింపులతో చందాలు ఇస్తున్నామని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు చేసిన ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. నాడు శ్మశానవాటిక కోసం చందాలు ఎందుకు వసూలు చేశారని ప్రశ్నించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు అప్పాల రాము, మార్వాడి సంఘం నాయకులు పవన్, రమణ పాల్గొన్నారు.

'మతి భ్రమించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే'

మంచిర్యాలక్రైం, మార్చి25 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తూముల నరేశ్ అన్నారు. ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. పాల్గొన్నారు.

'డబ్బులు వసూలు చేస్తున్నారనడం అవాస్తవం'

మంచిర్యాల, మార్చి25(ఆంధ్రజ్యోతి): ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్ తరుపున ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు డబ్బులు వసూలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఆరోపించడం అవాస్తవమని మద్యపాన, నిషేధ జిల్లా అధికారి నందగోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు డబ్బులు వసూలు చేయమని తమకు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదన్నారు. ఒక్కొక్క వైన్ షాపు యజమానుల నుంచి రూ.25వేలు వసూలు చేసినట్లు ఆరోపించడం సమంజసం కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకటించిన విషయాన్ని తాము ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లో తమ డిపార్ట్‌మెంట్‌ను లాగి శాఖను బదనాం చేయవద్దని కోరారు.

రైతుల ప్రయోజనం కోసమే టస్సర్ రేషం కృషి మేళా

- కలెక్టర్ కుమార్ దీపక్



దసలి పట్టుగూళ్ల నిల్వ భవనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

చెన్నూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : రైతుల ప్రయోజనంకోసం ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రాంచీలోని సీఎస్‌బీ-సీటీఆర్‌టీఐ సహకారంతో టస్సర్ రేషం కృషి మేళా నిర్వహించినట్లు కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం చెన్నూరు మండల కేంద్రంలోని దసలి పట్టుగూళ్ల నిల్వ భవనాన్ని (గిడ్డంగి) ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనం కోసం రూ. 40లక్షల అంచనా వ్యయంతో డీఎంఎఫ్‌టీ నిధుల కింద పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో పట్టుగూళ్ల నిల్వ భవనం ప్రారంభించామన్నారు. రైతు శ్రేయస్సులో భాగంగా టస్సర్ రేషం కృషి మేళా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. టస్సర్ పట్టు సాధనచేసే రైతులను ప్రోత్సహిస్తూ పట్టునూలు తయారీ, ఫ్యాబ్రిక్ తయారీ అభివృద్ధి చేయాలని, తద్వారా స్థానిక ప్రజల కు ఉపాధి అవకాశాలను సృష్టించ వచ్చని తెలిపారు. అనంతరం టస్సర్ సిల్క్ రీలింగ్ యంత్రాలతోపాటు ప్రత్యక్షంగా యంత్ర పని తీరును ప్రదర్శించారు. అనంతరం కోకన్ ఉత్పత్తి, టాసర్ గుడ్డు ఉత్పత్తిలో ఉత్తమ రైతులతో పాటు అధికారులుత్వరలో పదవీ విరమణ పొందనున్న సెంట్రల్ సిల్క్ బోర్డు చెన్నూరు భగవానులును సన్మానించి ధృవపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ రాథోడ్ పార్వతి, ములుగు ఆర్ఎస్ ఆర్ఎస్ రాఘవేంద్ర పాల్గొన్నారు. అంత కుముందు మోడల్ కొకూన్ మార్కెట్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జార్ఖండ్‌లోని రాంచీలో గల సీటీఆర్ అండ్ టీఐ సంచాలకులు డాక్టర్ బాలాజీ చౌదరి, ఛత్తీస్‌గడ్‌లోని బిలాస్‌పూర్‌లో గల బీటీఎస్ఎస్‌వో సంచాకులు సెల్వకు మార్, జిల్లా ఉద్యానవన పట్టుశాక సంయుక్త సంచాలకులు లత, వరంగల్ జిల్లా సంయుక్త సంచాలకులు అనసూయలతో కలిసి హాజరయ్యారు.

హుండీ లెక్కింపు

చెన్నూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మదన పోచమ్మ హుండీ ఆదాయం రూ. 2,75,272 వచ్చినట్లు దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రవికిషణ్ తెలిపారు. మంగళవారం ఆలయంలో హుండీ లెక్కించగా భక్తులు కానుకల ద్వారా సమర్పించిన రూ. 2,75,272 రాగా, మిశ్రమ బంగారం 2గ్రాముల 400 మిల్లీ గ్రాములు, వెండి 141 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఈవో రవి, ఆలయ సిబ్బంది, భక్తు లు పాల్గొన్నారు.

గంజాయి నియంత్రణపై నిఘా ఉంచాలి

- మంచిగా పని చేసిన వారికి గుర్తింపు
- రామగుండం సీపీ అంబర్‌కిషోర్‌ఝా



పోలీసు సిబ్బంది రివార్డు అందజేస్తున్న సీపీ అంబర్‌కిషోర్‌ఝా

మంచిర్యాలక్రైం, మార్చి25(ఆంధ్రజ్యోతి): గంజాయి నియంత్రణపై పటిష్టమైన నిఘా ఉంచి పూర్తిగా నిషేధించేందుకు చర్యలు చేపట్టాలని రామగుండం సీపీ అంబర్‌కిషోర్ ఝా అన్నారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో నెలవారి కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశానికి డీసీపీలు, అడిషనల్ డీసీపీ అడ్మిన్‌లు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు పాల్గొన్నారు. ముందుగా పోలీసుస్టేషన్ డివిజనల్ జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు సాక్ష్యాధారాల సేకరణ, చార్జిషీటుకు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై ఆయన అధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నమోదైన గ్రేవ్‌కేసులు, మహిళలపై నేరాలు, ఆస్థి నేరాలు, ఫోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డుప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతోపాటు కేసుల పరిష్కారం కోసం ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారని స్టేషన్ వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక పోలీసు అధికారి చట్టబద్ధంగా పని చేయాలని, మంచిగా పని చేసినప్పుడు వారికి గుర్తింపు వస్తుందన్నారు. ప్రతికేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలన్నారు. ఎస్సీ, ఎస్టీకేసుల్లో న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరుపాలని, ప్రతిరోజు ఒక రెండు గంటల పాటు పోలీ సుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు, బాధితులకు సమయం కేటాయించాలన్నారు. అలాగే పెండింగ్ కేసులను సమీక్షించాలన్నారు. ఏదైన సంఘటన జరిగినప్పుడు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలాన్ని తప్పనిసరిగ్గా వెళ్లాలని సూచించారు. అప్పుడే క్షేత్రస్థాయి సమాచారం సేకరించగలుగుతారన్నారు. ఈ సందర్భంగా గంజాయి స్వాధీనం కేసుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి రివార్డులను అందజేశారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ



విధులు బహిష్కరించిన న్యాయవాదులు

లక్షెట్టిపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట న్యాయస్థానంలో న్యా యవా దులు మంగళవారం తమ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేసారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్‌కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు అధికమవు తున్నాయని హైదరాబాద్‌లో న్యాయవాది ఇజ్రాయిల్ ఎర్రబాబుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిందితులను ఖటినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, కారుకూరి సురేందర్, భూంరెడ్డి, సత్తన్న, సత్యనారాయణ, శ్రీధర్, గోవింద్‌రావుతో పాటు న్యాయవాదులు ప్రదీప్‌కు మార్, రాజేశ్వర్, ప్రకాశం ఉన్నారు.

గర్మిళ్ల: మంచిర్యాల పట్టణంలోని జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన చేపట్టారు. హై దరాబాద్‌లోని చెంబాపేటలో అడ్వకేట్‌ను హత్య చేసిన వ్యక్తులను శిక్షిం చాలన్నారు. మంచిర్యాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టును బహిష్కరించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బార్ అసోసియేషన్ ఎలక్షన్ కమిషనర్ అనిల్ రాజు, స్వామి, జగన్, మురళి, రవి, మల్లేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

IN THE COURT OF THE XIV ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT:: AT:: HYDERABAD

O.S. NO. 425 OF 2024

Between:

Pradeep Kumar Dargad ...Plaintiff

AND

Rallapalli Mrunalini @ Bandla Mrunalini & others ...Defendants

To,

1. **Bandla Abhishek** Son of **Late. Bandla Anil Kumar**, Aged: Major, Resident of House No. 1-1/5-12, Plot No.A1, Laxmi Nagar, Road No.4, Mancherial -504208 (Defendant No.2)
2. **Bandla Abhilash** Son of **Late. Bandla Anil Kumar,** Aged: Major Resident of House No. 1-1/5-12, Plot No.A1, Laxmi Nagar, Road No.4, Mancherial -504208. (Defendant No.3)

Sir,

Take notice that the Plaintiff herein has filed the above referred suit for recovery of money and other reliefs. In the said suit you are arrayed as Defendant No. 2 and 3 and both of you are required to enter appearance personally or through duly instructed counsel on **16-04-2025** at **10:30 A.M.** in the court. On your failure to appear on the said date you will be set ex- partee and the matter will proceed as per law.

(By order of the Court)

Sd/- **Sancheti Deepak**
Aanand Chandarana
Advocates
M/s. S. Balchand Deepak & Co. Advocates & Solicitors
3-5-1/5, Ramkote, Hyderabad. 500001. Cell: 98480 95336
Counsel for Plaintiff